

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శుక్రవారం 14 నవంబర్ 2025
## వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





2 పేజీలో

# భూ కబ్జాలపై టీ-20

## జిల్లా అంతా బి.మఠం తరహా ప్రయోగం

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లాలో భూకబ్జాలపై ఆపరేషన్ టీ20 ప్రారంభమైంది. మైదుకూరు నియోజక వర్గం తరహాలో భూకబ్జాల గుట్టు విప్పేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి రంగంలోకి దిగారు. ప్రతి గ్రామానికొక రెవెన్యూ బృందాన్ని ఏర్పాటు చేసి రికార్డుల ఆధారంగా ప్రభుత్వ భూములపై సర్వే చేయించాలని సంకల్పించారు. ఇటీవల బి.మఠం మండలంలో చేసిన ప్రయోగం మంచి ఫలితాన్ని ఇవ్వడంతో వేల ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జాలు వెలుగు చూశాయి. ఏకంగా 14,660 ఎకరాలు తప్పుడు రికార్డులతో రికార్డుల్లో నమోదైనట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను అభినందించిన విషయం తెలిసింది. ఇదే తరహాలో మైదుకూరు, బద్వేల్, పులివెందుల నియోజక వర్గాల్లోని అన్ని మండలాలతో పాటు చింతకొమ్మదిన్నె, సిద్దవటం, ఒంటిమిట్ట పరిధిలో ఈ సర్వే చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. రెవెన్యూ గ్రామానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నాయకుల భూకబ్జాలను నిగ్గు తేల్చాలని జిల్లా ఉన్నతాధికారులు పట్టుదలగా ఉన్నారు. సీఎం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో కసరత్తు మొదలైంది.

- రెవెన్యూ గ్రామానికొక ప్రత్యేక బృందం
- పదేళ్ల క్రితం నుంచి రికార్డుల పరిశీలన
- బద్వేల్..మైదుకూరు నియోజక వర్గంలోని అన్ని మండలాలు టార్గెట్
- ఒంటిమిట్ట, సిద్దవటం, చింతకొమ్మదిన్నె కూడా..
- ఆశించిన ఫలితాన్ని ఇవ్వని గత సర్వేలు
- అందుకే ఇతర ప్రాంతాల అధికారుల బృందంతో లోతైన పరిశీలన
- కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

జనవరిలో..

# గండికోట ఉత్సవాలు

- పర్యాటక హబ్ గా కడప జిల్లా
- టెంపుల్ టూరిజం,ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి
- జిల్లా టూరిజం కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** వచ్చే ఏడాది జనవరి నెలలో గండికోట ఉత్సవాలు- 2025 నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ..మిగతా 2పేజీలో

పింఛన్ డబ్బులతో..

# ఉద్యోగి పరార్

- అంకాలమ్మ గూడూరులో 144 సెక్షన్ అమలు
- నిందితుడిని త్వరతో అదుపులోకి తీసుకుంటాం
- డీఎస్పీ మురళి నాయక్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సచివాలయ సిబ్బంది ఆ గ్రామ రైతులకు సంబంధించిన సబ్సిడీ డబ్బులు వికలాంగులకు,అవ్వతాతలతో పాటు వితంతువులకు ..మిగతా 2పేజీలో

ప్రభుత్వ సిబ్బంది తప్పిదం చేస్తే అది

## ప్రభుత్వం చేసినట్లే

- అరెస్టు చేసి రికవరీ చేయకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా
- ఎం.పి. వైయస్ అవినాష్ రెడ్డి



5లో

అసంపూర్తిగా..

# అంగన్వాడీ కేంద్రం

- రెండు సంవత్సరాలు గడుస్తున్న పూర్తిగాని అంగన్వాడి కేంద్రం
- వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు వేడుకలు..



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలం గొంటువారిపల్లెలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా రెండు సంవత్సరాలు గడుస్తున్న అసంపూర్తిగాపూర్తి గాని అంగన్వాడి కేంద్రం వెంటనే

గురుకులానికి

## కరువైన భద్రత

5లో

కొండను ఆక్రమించుకున్న వారిపై

## చర్యలు తీసుకోవాలి

6లో

చాపాడు, అన్నవరం గ్రామాల్లో కొనుగోలు

## కేంద్రాలు ఏర్పాటు

7లో

## సర్వే నెంబర్లన్నీ గోల్డెన్ రికార్డులుగా తీర్చిదిద్దండి!

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** భూ రికార్డుల స్వచ్ఛీకరణ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ రికార్డులను గోల్డెన్ రికార్డులుగా తీర్చి దిద్దే చర్యలను ముమ్మరం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న భూ సమస్యలపై.. రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణతో గోల్డెన్ రికార్డుల సాధన కోసం సంబంధిత రెవెన్యూ అధికారులతో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితి సింగ్, బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, కుడా సెక్రెటరీ శిరీష హాజరయ్యారు. ఇందులో భాగంగా బి.మఠం మండలానికి ఏర్పాటు చేసిన 20 మంది విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో కూడిన ప్రత్యేక టీమ్ సభ్యులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో గతంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల భూ ఆక్రమణలు, భూ రికార్డుల్లో తప్పిదాలు జరిగాయన్నారు. ప్రత్యేకించి బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలతో పాటు, బి.మఠం మండలంలో అధిక సంఖ్యలో భూ సమస్యలు ఉన్నట్లు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదులు అందడం జరిగిందనన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక టీముల ద్వారా అన్ని గ్రామాలలో రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో గండికోట ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా టూరిజం కమిటీ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జెసి అదితి సింగ్,డి ఎఫ్ఓ వినీత్ కుమార్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ గండి కోట ఉత్సవాలను జనవరి నెలలో వారం రోజులపాటు నిర్వహించేందుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఇందులో మొదటి నాలుగు రోజులు ప్రమో షనల్ ఈవెంట్స్ నిర్వహించాలని మిగతా మూడురోజులు ముఖ్యమైన ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన ఈవెంట్లలో భాగంగా నిర్వహించే ప్రదర్శనల్లో జాతీయ స్థాయిలో పేరు పొందిన మ్యూజిక్,డాన్స్ బృందాలను ఆహ్వానించాలన్నారు. గండికోట ఉత్సవాల్లో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సంఘాలతో కడప జిల్లా స్ట్రీట్ ఫుడ్ ఏర్పాటు చేసే విధంగా ప్లాన్ చేయాలన్నారు. అలాగే ఎగ్జిబిషన్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గండికోట ఉత్సవాల నేపథ్యంలో గండికోట ప్రాంత పరిసర ప్రాంతాలను విద్యుత్ లైట్లతో అలంకరించాలని అన్నారు. మౌలిక వసతులు టాయిలెట్స్ పారిశుద్ధ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే గండికోట టూరిజంకు ప్రత్యేకంగా ఆహ్వానం బోర్డులను శాశ్వత ప్రాతిపదిక ఏర్పాటు చేయాలన్నారు. మైలవరం బోటింగ్, అడ్వెంచర్ ఆక్టివిటీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అలాగే గండికోట చరిత్రపై సురభి నాటక బృందంతో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. గండికోట ఉత్సవాలను ప్రమోట్ చేసే విధంగా బైక్,సైక్లింగ్ వంటి ఈవెంట్లతో పాటు బెంగళూరులో ప్రమోషనల్ ఈవెంట్‌కు ప్రణాళికలు చేయాలన్నారు. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంగన్వాడీ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని గ్రామస్తులు వేడుకలు వివరాల్లోకి వెళితేకడపజిల్లా కాశినాయన మండలం గొంటువారిపల్లెలో నూతన అంగన్వాడీ భవనం 2 సంవత్సరాలుగా పూర్తి స్థాయికొచ్చి నిలిచిపోయింది.గొంటువారిపల్లె గ్రామం ఏర్పడినప్పడి నుండి ఇప్పటివరకు పిల్లలకు గ్రామములో అంగన్వాడీ భవనం నిర్మించలేదు.పిల్లలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే చదువును అభ్యసిస్తున్నారు.పిల్లలకు ఆ అద్దె భవనంలో కనీస వసతులు కూడా ఉండవు.ఈ సమస్యపై రెండు నెలల క్రితం గ్రామస్థులు కడప గ్రీవెన్సులో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారులు స్పందిస్తూ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి త్వరలో పూర్తి చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి అర్జీ దారులనుంచి సంతకాలు,ఫోటోలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించి చేతులు దులుపుకొన్నారు. పిల్లలకు ఈ నూతన అంగన్వాడీ భవనం ఎప్పటికి పూర్తవుతుందో అని స్థానికులు, తల్లిదండ్రులు చింతిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి త్వరగా భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు.

# భూ కబ్జాలపై.. టీ20

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వ హాయంలో యథేశ్చగా భూకబ్జాలు సాగాయి. బలమున్న వైసీపీ నేతలు అవకాశం ఉన్నంతవరకు ప్రభుత్వ భూములను ఆక్రమించారు. వేల ఎకరాలు అన్యాక్రాంతమైంది. దర్జాగా ప్రభుత్వ సబ్సిడీలను ఉపయోగించుకుని పండ్లతోటలు సాగు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంతోనే కబ్జాలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమణకు గురైన వందల ఎకరాలను స్వాధీనం చేసుకుంది. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల చెర వీడలేదు. మైదుకూరు నియోజక వర్గంలోని బి.మఠం మండలంలో జరిగిన భూకబ్జాలపై జిల్లా యంత్రాంగానికి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. బి.మఠం ఎమ్మెల్యే పుట్టా సొంత మండలం కావడంతో ఆ ప్రాంతంలో జరిగిన భూకబ్జాలను వెలికి తీసి పేదలకు పంచాలని గట్టి పట్టుదలగా ఉన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ రంగంలోకి దిగారు. మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక బృందం చొప్పున 20 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో టీంకు వీఆర్వో, విలేజీ సర్వెంట్, డిప్యూటీ తహశీల్దారు ఉంటారు. మఠంలో సిబ్బంది తక్కువగా ఉండడంతో బద్వేలు, మైదుకూరు, గోపవరం, బి.కోడూరు మండలాల నుంచి సిబ్బందిని తీసుకువచ్చి విచారణ అధికారులుగా నియమించారు. ఈ టీంలు క్షేత్రస్థాయికి వెళ్లి భూముల్లో సాగులో ఎవరున్నారు. ఒరిజనల్ పట్టాలు ఎప్పుడు ఇచ్చారు వంటి వివరాలు సేకరించారు. దీంతో ఆక్రమణల గుట్టు వీడింది. 7,512 మంది దొంగపట్టాలు తయారు చేసుకుని 14,661 ఎకరాలు ఆన్‌లైన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 16 రెవెన్యూ గ్రామాల్లో ఈ ఆక్రమణలు జరిగినట్లు తేలింది. ఇప్పటికే కొన్ని భూములను స్వాధీనం చేసుకున్నారు. ఒక్క బి.మఠం మండలంలోనే ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవచ్చు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఫలించిన ప్రయోగం.. ఇతర ప్రాంతాల్లో అమలు..**

బి.మఠం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే వ్యూహం ఫలించడంతో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఇతర మండలలాపై కూడా ఫోకస్ పెట్టారు. మైదుకూరు నియోజక వర్గంలోని ఖాజీపేట, మైదుకూరుతో పాటు బద్వేల్ నియోజక వర్గంలోని అట్లూరు మొదలు కాశినాయన మండలం వరకు, చింతకొమ్మదిన్నె, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల్లో చోటుచేసుకున్న భూకబ్జాలపై సర్వే చేయించేందుకు ప్రయత్నిస్తున్నారు. రెవెన్యూ గ్రామాని ఒక బృందం ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల నిగ్గు తేల్చాలని నిర్ణయించారు. ప్రధానంగా బద్వేల్ నియోజక వర్గంలో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారు. బి.కోడూరు, పోరుమామిళ్ళ, కాశినాయన, కలసపాడు వంటి మండలాల్లో వందల ఎకరాలు ఆక్రమించి దర్జాగా అనుభవిస్తున్నారు. ఈ మండలాల నుంచి అందిన ఒకటిఅరా ఫిర్యాదులు పరిశీలించి ఇప్పటికే వందల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. కానీ ఎటువంటి ఫిర్యాదులు లేకపోవడంతో ఇప్పటికే వేల ఎకరాలు ఆక్రమణదారుల చేతల్లోనే ఉంది. ఈ క్రమంలో మొదట బద్వేల్ నియోజక వర్గంలోని అన్ని మండలాలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసే ప్రయత్నాలు మొదలయ్యాయి. మరో వారం రోజుల్లో ఈ కమిటీలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని రెవెన్యూ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## సహకార సంఘాలను బలోపేతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేయడంలో మంరింత కృషి చేయాలని.. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సభ్యులులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సహకార బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. రైతు సంఘాలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో డిసిసిబి అనుబంధంగా నడుస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ప్రాజెక్ట్ యొక్క కంప్యూటరైజేషన్, ఎంపీఎఫ్ సి గోడౌన్ల నిర్మాణం, కామన్ సర్వీసు సెంటర్ల నిర్వహణ, పెట్రోల్ ఔట్ లెట్స్ నిర్వహణ, ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాల (పిఎంబీజే ఏకే)నిర్వహణపై ప్రోత్సాహం తదితర అంశాల్లో జిల్లా సహకార కేంద్రం నిర్వహణ, అభివృద్ధి పురోగతిపై సమీక్షించి జిల్లా కలెక్టర్ పలు సూచనలిచ్చారు. అనంతరం అఖిలభారత సహకార వారోత్సవాలకు సంబంధించిన పొస్టర్ ను జిల్లా కలెక్టర్ డిసిబి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో వెంకట సుబ్బయ్య, డిసిబి సీఈవో రాజామణి, నాబార్డు ఎజిఎం విజయవిహారీ, డీసీవో సుభాషిణి, డిపివో రాజ్యలక్ష్మి, జిల్లా వెటర్నరీ, మార్కెటింగ్, ఆప్కాబ్ అధికారులు, బ్యాంకు అధికారులు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17నుంచి 26 వరకు పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు పాఠశాలల్లో మరో విడత ప్రత్యేక ఆధార్ క్యాం పులు నిర్వహించాలని ఆ శాఖ డైరక్టర్ శివప్రసాద్ బుధవారం కలెక్టర్లకు లేఖ రాశారు. రాష్ట్రంలో సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు తర్వాత నాలుగేళ్లుగా మారుమూల ప్రాంతాల్లోనూ ఆధార్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆధార్ జారీ సంస్థ గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 15.46 లక్షల మంది పిల్లలు తమ ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాల్సి ఉంది.

## పింఛన్ డబ్బులతో ఉద్యోగి పరారీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పెన్షన్ డబ్బులను విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ మల్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి తన స్వప్రయోజనం కోసం ఆ డబ్బులు అన్ని తీసుకొని పరారీ అయ్యారు. దీనితో ఈ విషయం సింహాద్రిపురం మండలంలో దావనాలముగా విస్తరించి డబ్బులను ఇచ్చినటువంటి రైతులు తెలుగుదేశం పార్టీతో పాటు వైకాపా నాయకులను ఆశ్రయించారు దీంతో ఏమి జరుగుతుందో అన్న ఉద్దేశంతో పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సింహాద్రిపురం మండల వ్యాప్తంగా 144 సెక్షన్ ను అమలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వికలాంగులకు వితంతువులతో పాటు అవ్వాదాతలకు అందిస్తున్న పింఛన్ డబ్బులతో పాటు రైతులకు సంబంధించిన సబ్సిడీ విత్తనాలు ఎరువులు సంబంధించిన డబ్బులను ప్రవీణ్ కుమార్ రెడ్డి తీసుకొని పరారీ అయ్యారని దీనిపై రెండు కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు. త్వరలోనే అతనిని అరెస్టు చేసి ఇందుకు సంబంధించిన డబ్బుల ను రికవరీ చేసి కోర్టు ద్వారా బాధ్యులకు అందజేస్తామన్నారు అయితే ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని డిఎస్పి మురళి నాయక అన్నారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి గతంలో రాయచోటి ప్రాంతంలో పనిచేసేవాడని గత మూడు నెలల క్రితం సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరు సచివాలయానికి వచ్చి పనిచేస్తూ ఉన్నారన్నారు అయితే ఈ నెల ఇవ్వవలసిన పెన్షన్ డబ్బులతో పాటు రైతుల వద్ద తీసుకున్న సబ్సిడీ విత్తనాలు ఎరువులు డబ్బులను కూడా అతను తీసుకుని పరారీ అయ్యాడు అన్నారు సచివాలయ అధికారులు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేశామని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని అంతే తప్ప ఇందులో ఎటువంటి రాజకీయ నాయకుల జోక్యం అవసరం లేదన్నారు దీనిపై ధర్నాలు రాస్తారోకాలు అని తిరిగితే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

**VIKAS COLLEGE OF EDUCATION (B.Ed.,)**
Pabbapuram Village, C.K.Dinne Mandal. Kadapa. Contact No.: 8247202112

**B.Ed. Admission Notification Spot Admissions & Management Quota EDCET Code:VCEP**

Applications are invited for Spot Admission and Management Quota Admissions in B.Ed Course. Candidates having Degree with 50% for OC and 45% for BC, SC and ST/PH with qualified EDCET or without qualified EDCET. Eligible Candidates may attend on or before 15.11.2025 for Spot Admissions and Management Quota admissions with all original Certificates.

**PRINCIPAL**

# ఖాజీపేట మండలంలో పుల్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## మండల వ్యవసాయ అధికారిని నాగర్జున



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలో పుల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మద్దతు ధరకు ధాన్యం విక్రయించదలచిన రైతులు పుల్లూరు రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు నమోదు చేయాలి.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరలు గ్రేడ్ 'ఎ' రకం: రూ. 2389 సాధారణ రకం: రూ. 2369 మద్దతు ధర పొందడానికి నాణ్యత ప్రమాణాలు:వ్యర్థాలు (మట్టి, రాళ్లు) 1% వరకు. చెత్త,తాలు 1% వరకు 3. చెడిపోయిన, రంగు మారిన, పురుగు తిన్న ధాన్యం 5% వరకు. పరిపక్వం కాని, వంకర తిరిగిన ధాన్యం 3% వరకు. తేమ శాతం 17% లోపు ఉండాలి.నాణ్యత ప్రమాణాలు పాటించిన రైతులకే మద్దతు ధర లభిస్తుంది. గన్ని బ్యాగులు మిల్లర్ల ద్వారా రైతులకు అందజేస్తారు. రవాణా ఖర్చును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.పుల్లూరు కొనుగోలు కేంద్రాన్ని ప్రకృతి వ్యవసాయం డిపిఎంఎస్ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి నాగ అర్చన పరిశీలించి వ్యవసాయ సహాయకులకు సూచనలు ఇచ్చారు.

# సుస్థిరాభివృద్ధి పై అవగాహన -ఎంపీడీవో



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** సుస్థిర అభి వృద్ధి, లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులలో భాగంగా త్రాగునీరు రహదారులు పర్యావరణం పరిశుభ్రత పచ్చదనం ఉంటే వనరులు సమకూర్చే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. శిక్షణలో చెప్పినటువంటి ప్రతి అంశాన్ని సద్వినియోగం చేసుకొని వారి వారి గ్రామాలలోని ప్రజలకు వీటిపై సమగ్రంగా చర్చించి వారికి అవగాహన కల్పించి గ్రామాల అభివృద్ధికి మలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఈటిసి సరళ, పిఓటి భాను ప్రశాంత్, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

# వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వరిపంట పండించే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ఇడుపులపాయ-2 రైతు సేవ కేంద్రాన్ని ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరిధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ రూ.2389, సాధరణ రకం రూ. 2369 లకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని సలహా, సూచనలకు సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేఖ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించండి

## ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ నాగేంద్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. గురువారం కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.బాలగౌండ గంగాధర్ నైతృత్వంలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలో చేరడం ఒక కొత్త అధ్యాయమని, దీనిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువు, క్రీడల్లో రానించినప్పుడే భవిష్యత్‌కి పునాది వేసినట్లేనని అభిప్రాయపడ్డారు. అలాగే డా.బాలగౌండ గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లో పట్టుదల, సామర్థ్యం, శ్రమించే తత్వం ఎక్కువగా ఉంటుందని, వీరు అధ్యాపకుల సూచనలు పాటిస్తే అనేక విజయాలు సొంతం చేసుకోవచ్చన్నారు. కళాశాల మెరిట్ విద్యార్థులను అభినందించేందుకు అధ్యాపకులు తమ సొంత ఖర్చులతో సత్కారం, మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.సుధాకర్, డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, డా.రామకృష్ణ, డా.శ్రీకాంత్ రెడ్డి, డా.నాగలక్ష్మిదేవి, కిరణ్మయి, రాజారెడ్డి, అరవింద్, వినోద్, ప్రసాద్, మాధవరావు, షఫివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**విధ్యార్థినిలకు ఘన సన్మానం..**

తృతీయ సంవత్సర విధ్యార్థిని మానస, ప్రథమ సంవత్సర విధ్యార్థిని కాత్సాయని లను కళాశాల వ్యాయామ అధ్యాపకుడు ఘనంగా సన్మానించారు. వీరి ప్రతిభను అభినందిస్తూ మరెన్నో విజయాలు సొంతం చేసుకుని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయండి

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామంజనేయులు




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 30న కడపలో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఆ సంఘం నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ తమ సంక్షేమ బోర్డు నిధులు కార్మికులకు అందేలా, ఇతర రాష్ట్రాల తరహా సంక్షేమ పథకాలు అమలు, పెండింగ్ క్లయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సిఎం చంద్రబాబు తమ కార్మికులకు పనిముట్లు ఇచ్చారని, ఆ పనిముట్లను రిజిస్ట్రేషన్ కలిగిన కార్మికులకు అందజేయాలన్నారు. అలాగే ఇంటి స్థలాల మంజూరు, తమ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె అధ్యక్షుడు దస్తగిరి, ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, జమాల్, బుజ్జి, సిద్దయ్య, సుబ్బారావు, మల్లికార్జున, బాబా, మదార్, బాబు, వెంకటేష్, రమణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ వస్తువులు వద్దు.. స్వదేశీ వస్తువులే ముద్దు

## బీజేపీ ఖాజీపేట మండలం అధ్యక్షుడు పోకల శ్రీకాంత్ రెడ్డి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులే ముద్దు అని బిజెపి మండల అధ్యక్షుడు పోకల శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు పోకల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఖాజీపేట మండల పరిధిలోని కొత్తపేటపంచాయతీ, నాగసానిపల్లె పంచాయతీ,ఆత్మనిర్భర్భారత్ - ప్రవాసీయోజన కార్యక్రమం గురువారం నిర్వహించారు. విదేశీ వస్తువుల్ని వాడటం వల్ల మన దేశం అభివృద్ధి చెందే ఆస్కారం ఉండదు కాబట్టి స్వదేశీ వస్తువుల్ని వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల అధ్యక్షులు పోకల శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ లోకేష్ యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగు మరియు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం మరియు ప్రభుత్వ ఉద్యాన శాఖ వారు సంయుక్తంగా ఉద్యాన పంటల సాగు మరియు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఉద్యాన పంటలైన అరటి, పసుపు, మిరప మరియు టమాటా మొదలగు వాటి సాగు మెలకువలు, సస్యరక్షణ విధానాలు, పోషక యజమాని పద్ధతుల గురించి కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ ఎం. బాలకృష్ణ మరియు డాక్టర్ ఎస్. ఫిరోజ్ హుస్సేన్ సవివరంగా తెలియజేశారు. మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి వి రామకృష్ణ ప్రభుత్వ పథకాలైన ఆయిల్ ఫామ్, ఎదురు సాగు మరియు వివిధ ఉద్యాన పంటలు వేసుకోవటానికి ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీలు స్కీముల గురించి క్లుప్తముగా రైతులకు తెలియజేశారు. కెవికె శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, రైతులకు మధ్య చర్చ కార్యక్రమం కూడా జరిగి రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు సవివరంగా తెలియజేశారు. ఉద్యాన పంటల సాగుకు సంబంధించిన కరపత్రాలను ఉద్యాన శాఖ వారు రైతు సోదరులకు అందించారు. కె. వి. కె వనిపెంట శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులతో పాటు సుమారుగా 74 మంది రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# గ్రామాలను ఆదర్శ, పరిశుభ్ర పంచాయతీలుగా తీర్చిదిద్దుకోవాలి

## పరిశుభ్రత, పచ్చదనం నిరంతర ప్రక్రియలుగా కొనసాగాలి - గ్రామస్థాయి అధికారులకు సుస్థిరాభివృద్ధి శిక్షణా కార్యక్రమం

## రాష్ట్ర ఫ్యాకల్టీ సభ్యురాలు సరళ






**వల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి సాధనే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఫ్యాకల్టీ సభ్యురాలు సరళ అన్నారు, అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం భాగస్వాములుగా ఉంటూ ఆయా గ్రామాలను ఆదర్శ పరిశుభ్ర గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు, వల్లూరు ఎంపీడీవో సభాభవనంలో గ్రామస్థాయి అధికారులకు సుస్థిరాభివృద్ధి అంశంపై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టీ సభ్యురాలు సరళ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి వసతి, పరిశుభ్రత, పచ్చదనం అనేవి నిరంతర ప్రక్రియలుగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు, ఈ పనులు సక్రమంగా జరగకుంటే మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు, గ్రామాల్లో సుస్థిరత లక్ష్యాల సాధనలో భాగంగా పరిశుభ్రత, పచ్చదనం పెంపుకు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, సెక్రటరీలు తమ పరిధిలోని సర్పంచులు, ఉపసర్పంచులను భాగస్వాములుగా చేసుకునే బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని సూచించారు, తడి, పొడి చెత్త వేరు చేసే విధానాలు, వర్మీ కంపోస్ట్ తయారీపై గ్రామస్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీడీవో జి.వి. రఘురాం, డిప్యూటీ ఎంపీడీవో వి. శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుమలత, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రుణాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వెలుగు కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు కల్పన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు స్వయంగా తీసుకుంటున్న రుణాలను సమర్థవంతంగావినియోగించి, సుస్థిరమైన జీవనోపాధులను ఏర్పరుచుకోవాలని సూచించారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్మార్ట్ కిచెన్ నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేసి, దానిని విజయవంతంగా కొనసాగించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై యం. యస్. ఈ. సి. సభ్యులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఏ.పి.డి,ఏ.పి.యం., సిసి లు, అకౌంటెంట్, మరియు యం.యస్.ఈ.సి. సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో ఎన్నిక ఏకగ్రీవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఏపీ ఎన్జీవో కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు ప్రొద్దుటూరు ఎన్నికలు అధికారి గా యం. బాలపుల్లయ్య, సహాయ ఎన్నికల అధికారి గా పద్మనాభరావు, పరిశీలకులు గా నిత్య పూజయ్య ను ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో హెూం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారి యం బాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఏపీ యన్ జి జి వో అసోసియేషన్ కు 18పోస్టులకు గాను ఒక్కొక్క నామినేషన్ మత్రమే దాఖలు అయినందువల్ల మొత్తం సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, కార్యదర్శి నిత్య పూజయ్య, పాల్గొన్ని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు బి శ్రీ నివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యా సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ ఆధ్వర్యంలో ఉద్యగుల డిమాండ్స్, జి పీ ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, డి ఏ, చైల్డ్ కేర్ లీవ్, పోలీస్ వారికి సరండర్ లీవ్, చాలా డిమాండ్స్ సాధించారాని, త్వరలో పీ ఆర్ సి, మరియు ఇతర డిమాండ్స్ తప్పకుండా సాధిస్తారని తెలిపారు. ఏపీ ఎన్జీవో ప్రొద్దుటూరు అధ్యక్షులు జె.రామసుబ్బయ్య, సహ అధ్యక్షులు జె అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు నాగరాజు, వరప్రసాద్, నాగార్జున, అన్వర్ హుస్సేన్, పిఐ సంధ్యారాణి (మహిళా), సెక్రటరీ ఈ.ప్రమీల, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు మధు సూదన్ రెడ్డి, నారాయణ రాజు, సుబ్బారాయుడు, రెడ్డయ్య, సుజాత (మహిళ), కోశాధికారి సదాశివయ్య, డిఈసి మెంబర్లు: సాదిక్ సాహెబ్, నరసింహ, లను ఏక గ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మైదుకూరు అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి రాఘువ, పెన్షనోర్ల అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, కార్యదర్శి వెంకటయ్య,అధ్యక్షులు రామసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కి, రాష్ట్ర ఉపాధ్యక్షునికి,జిల్లా అధ్యక్షులు, కార్యదర్శికి ధన్యవాదాలు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో ఉద్యోగులు, పెన్షనర్లు హాజరయ్యారు.

## ఎల్సిడిసిపై ఏఎన్ఎం, ఆశాలకు శిక్షణ



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని పట్టణ ఆరోగ్య కేంద్రం నగరిగుట్ట లో ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్. స్నేహ ప్రత్యూష మరియు డి ప్యూటీ ఏ చీఓ ఆర్. ప్రసన్న లత మరియు మ్ పిఛ్ఇ సతీష్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ పారామెడికల్ సిబ్బందికి శిక్షణ కల్గించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర లోని ఆశ, మగ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని ఈ వ్యాధి చికిత్స. కారణాలు నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం మొదలగునవి వైద్య వివరించారు. మరియు మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు, మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారని ఆమె వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏన్మ్స్, ఆశాలు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రతతో రోగాలు దూరం

### ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ తెలిపారు. గురువారం నగర పర్యటనలో భాగంగా మేకల దొడ్డి పరిశీలించారు. జంతువులను వధించిన తర్వాత వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఒకే చోట పోగు చేసి వాహనాలకు అందించాలని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వెదజల్లుతూ రోగాల బారిన పడేందుకు అవకాశం ఉందన్నారు. ఏడురడ్ల సర్కిల్ వద్ద పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు పలు సూచనలు ఇచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కార్మికులను ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశప్రగతిలో నెహ్రూ పాత్ర అద్వితీయం

### చర్చా గోష్టిలో మాజీ ఎంపీ డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** దేశ ప్రగతిలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అద్వితీయమైన పాత్ర పోషించారని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం గుంటూరులో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో నెహ్రూజీ పాత్ర అంశంపై చర్చ గోష్ఠీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పండిట్ నెహ్రూ దేశ ప్రగతికి బలమైన పునాది వేశారని, ఆ పునాదిపైనే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు నవభారత నిర్మాణాన్ని చేపట్టాయని తెలిపారు. డాక్రనంగల్, హిరాకుడ్, నాగార్జున సాగర్, తుంగభద్ర తదితర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలతో ఆహార ధాన్యాల కొరత తీర్చారన్నారు. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలు ఆయన హయాంలో ఏర్పాటైనట్లు వివరించారు. ప్లానింగ్ కమిషన్, ఐఐటి, ఎయిమ్స్, సెయిల్, ఓఎన్జిసి, డిఆర్డీఓ, ఐఐఎం, ఇస్రో, బిహెచ్ఇఎల్, ఎల్ఐసి, ఎలక్షన్ కమిషన్ తదితర సంస్థలు కూడా ఆయన హయాంలోనే వచ్చాయన్నారు. పండిట్ నెహ్రూ చరిత్రకారుడు, యుగపురుషుడు అని తులసిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు లక్ష్మణరావు, ప్రొఫెసర్లు రంగయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# సింగనమల నియోజకవర్గం పార్టీ కమిటీలపై సమావేశం



**పులివెందుల మేజర్‌న్యూస్:** సింగనమల నియోజకవర్గం పార్టీ కమిటీలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీలు పూర్తి,పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం మరియు ప్రజలతో అనుబంధాన్ని మరింతగా పెంపొందించే దిశగా మార్గదర్శక సూచనలు చేశారు. పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి గ్రామంలో పార్టీ శక్తిని విస్తరించేలా చురుకైన చర్యలు చేపట్టాలని భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సూచించారు. ప్రజలకు పార్టీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు శ్వెంకటశివుడు యాదవ్ సింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసా నాయుడు అనంతపురం జిల్లా %ణజమీ% ఛైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి , నియోజకవర్గ పరిశీలకులు పర్విన్ తాజ్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోటర్ కేబుల్ వైర్ల దొంగల అరెస్ట్



**పులివెందుల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మురారి చింతల అంబకపల్లె గ్రామాలలోని రైతుల పొలాల్లో కేబుల్ వైర్లను కత్తిరించి షెడ్డు పగలగొట్టి అందులోని కేబుల్ వైర్లు దొంగలించిన కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. గురువారం డిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు దొంగలించిన కేసులో జమ్మయ్య అతని తండ్రి మోతి నాగరాజులను గురువారం లింగాల మండలం అంబక పల్లె గ్రామ సమీపంలోని ముదిగుబ్బ రోడ్డు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం రోడ్డులో ముద్దాయిల ను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. లింగాల మండలంలోని మురారి చింతల. కోమన్నుతల అంబకపల్లె గ్రామాల్లోని రైతుల పొలాల్లో విద్యుత్ మోటర్లు కత్తిరించిన కేసులో లింగాల పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే చోరీలకు కుమార్ కానిస్టేబుళు పాల్గొన్నారు

# గురుకులానికి కరువైన భద్రత

## పర్యవేక్షణ లోపంతో అల్లాడుతున్న విద్యార్థులు




**తొండూరు, మేజర్‌న్యూస్ :** తొండూరు అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో సీసీకెమెరాలు లేకపోవడంతో భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. వెలుపలి వ్యక్తులు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించే పరిస్థితులు నెలకొన్నాయి. విలేకరులకు అనుమతి నిరాకరించడం ద్వారా నిజ పరిస్థితులు వెలుగులోకి రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులు దారుణంగా ఉన్నాయని విద్యార్థులు వాపోతున్నారు. హాస్టల్ పరిసరాలు మురికినీటితో నిండిపోవడం, మరుగుదొడ్లకు తగిన శుభ్రత లేకపోవడం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. భోజనశాలలో పరిశుభ్రత లేకపోవడం వల్ల అనారోగ్యసమస్యలు బారినపడే ప్రమాదం ఉందని. అలాగే సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.. "విద్యార్థులు భద్రతతో, ఆరోగ్యకర వాతావరణంలో చదవడం ప్రభుత్వ బాధ్యత" అని వారంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సీసీ పర్యవేక్షణ ఏర్పాటు చేయ్యాలని అలాగే పారిశుధ్య లోపించకుండా మంచి వాతావరణం లో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వాతావరణ మార్పులతో జాగ్రత్త వహించండి

## వైద్య అధికారి వినయ్ కుమార్ వెల్లడి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వాతవరణం మార్పు వల్ల నిమోనియా అవకాశం ఉన్నందున ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో గురువారం సి.బోయినపల్లి, ఈ.బోయినపల్లిలో లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజలకు వ్యాధులపై శుభ్రతపై అవగాహన కల్పించారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాలు పడి, వాతావరణం మారిందన్నారు. మంచు పడుతున్నందున జలుబు, దగ్గు ఉందన్నారు. కాచి వడగట్టిన నీటిని తాగాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో లార్వా ఉన్న నీటిని తొలగించి తొట్లను శుభ్రపరచుకోవాలన్నారు. దోమలను నివారించాలంటే, రాత్రి వేళలో వేపాకు పొగ వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. మండలంలో తడి ప్రదేశాలలో అబౌట్ బ్లీచింగ్ చల్లిస్తున్నామన్నారు. నిల్వ ఉన్న మురికి నీటిలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. సిబ్బంది చేత మండలంలో సర్వే చేస్తూ అవసరం ఉన్న చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శిరీష, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను బిపిఎస్ క్రమబద్ధీకరించుకోవాలి

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణదారులుప్లానుకు విరుద్ధంగా నిర్మించి నటువంటి భవనాలను బిపిఎస్ క్రమబద్ధీకరించుకోవాలి అని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురపాలక పరిపాలన శాఖ వారు ప్రణాళిక బద్ధంగా పట్టణాలను అభివృద్ధి చేయుటలో భాగంగా 01.01.1985 నుండి 31.08.2025 కాలం నందు అనధికారంగా మరియు అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవనాలను క్రమబద్ధీకరించు నిమ్మిత్తం జి.వో.ఎం.ఎస్.నెం. 225, తేది: 12.11.2025 జారీ చేసియున్నారుఅనికావున అనధికారంగా మరియు అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవన యజమానులు లైసెన్సేడ్ ప్లానర్స్ ద్వారా దరఖాస్తు చేసుకుని మీ యొక్క భవనాలను క్రమబద్ధీకరించుకోగలరు. లేనిచో సదరు భవనాలను సీజ్ చేయడం,కూల్చివేయడం,క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు తదుపరి ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని తెలిపారు. కావున బద్వేలు పురపాలక సంఘం పరిధిలో అనధికారంగా మరియు అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించినటువంటి భవన యజమానులు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం - 2025 ద్వారా మీ యొక్క భవనాలను క్రమబద్ధీకరించు కోవలసినదిగా తెలపడమైనది. చివరి తేది: 12 మార్చి 2026 గడువు ఉన్నదని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని కలిసిన ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆనంతపురంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ శాసనమండలిసభ్యులు రామగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంపై, అలాగే రాయలసీమలో కొత్త పారిశ్రామిక ప్రాజెక్టుల స్థాపనపై కూడా చర్చ జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పారిశ్రామిక రంగం బలోపేతం కావడం ద్వారా ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది తప్పిదం చేస్తే అది ప్రభుత్వం చేసినట్లే

## నగదు రికవరీ చేయకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఎంపీ అవినాష్ రెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లో సచివాలయ సిబ్బంది ఎం ప్రవీణ్ కుమార్ రెడ్డి వికలాంగుల, వితంతు అవ్వ తాతల పెన్షన్ డబ్బులను అలాగే రైతులకు సంబంధించిన సబ్సిడీ ఎరువులు విత్తనాల డబ్బులతో పరారీ అయ్యాడని దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి వారం రోజుల్లో అరెస్టు చేసి సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. దీనిపై సింహాద్రిపురం మండలం పోలీస్‌స్టేషన్లో గురువారం ఉదయం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో అవ్వ తాతలతో పాటు వితంతు వికలాంగ పెన్షన్ డబ్బులను పంపిణీ చేయాలని అలాగే రైతులకు సంబంధించిన డబ్బులను కూడా వెనక్కి ఇప్పించాలన్నారు .ఇప్పటికే విత్తనాల కోసం రైతులు అప్పులు చేసి మరి అతని చేతికి డబ్బులు ఇచ్చారని సచివాలయ సిబ్బంది చేతికి డబ్బులు ఇస్తే అది ప్రభుత్వం చేతికి ఇచ్చినట్లు అవుతుంది అన్నారు ప్రభుత్వమే ప్రజలను మోసం చేస్తే ఇంకా తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ఆయన పేర్కొన్నారు . ఈ విషయమై సింహాద్రిపురం మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉండటం వల్ల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో సిఐ రమణ తదితరులు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఎక్కడ కూడా ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడంతో ఎంపీ



అవినాష్ రెడ్డి సింహాద్రిపురం మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు




**తొండూరు మేజర్‌న్యూస్ :** స్థానిక వెలుగు కార్యాలయములో గురువారం మండల పరిధిలోని సంతకొవ్వూరు గ్రామ సంఘం లోని సంధ్య స్వయం సహాయక సంఘం 10 మంది సభ్యులకు డిజిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రణాళిక ప్రకారం రూ.20 లక్షలు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట నారాయణ మంజూరు చేయడమైనది,సభ్యులకు పాడి గేదెలు,గొర్రెలు మేకలు కచ్చితంగా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ జిలాని బాషా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ అనురాధ. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సాయినాథుడి ఆలయంలో అన్నప్రసాదం వితరణ





**కొండాపురం మేజర్‌న్యూస్ :** కడప నుంచి తాడిపత్రి హైవే పోయే దారిలో కొండాపురం దాటగానే 10 కిలోమీటర్లలో వెంకటాపురం గ్రామం వద్ద శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నెలకొని ఉంది. ఇక్కడ సాయిగురు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సాయిగురు కిరణ్‌రెడ్డి నిర్వహణలో దేవాలయం దినదినాభివృద్ధి జరుగుతూ ఉంది గత నాలుగు సంవత్సరములుగా ప్రతి గురువారము 400 మందికి పైగా భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. భక్తులను, ప్రయాణికులను, ద్విచక్ర వాహనదారులను, పాదాచారులను ఆప్యాయంగా ఆహ్వానిస్తూ మంచి రుచికరమైన శుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారు ఇటువంటి మంచి కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు భక్తులు ప్రయాణికులు నిండు మనస్సుతో అభినందిస్తున్నారు.

# గ్రామాలలో సుస్థిర అభివృద్ధే లక్ష్యం

## గోపవరం ఎంపీడీవో సురేష్ బాబు



**బద్వేల్ ( గోపవరం) మేజర్‌న్యూస్ :** గ్రామాలలో సుస్థిర అభివృద్ధి థీమ్-5 కార్యక్రమం ముఖ్య లక్షమని గోపవరం మండల అభివృద్ధి అధికారిసురేష్ బాబు తెలిపారు. గ్రామాలలోపరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామ పంచాయతీ అనే అంశం పై గోపవరం మండలంలోని సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, మరియు పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ.జి. సురేష్ బాబ్, డిప్యూటీ ఎంపీడీవో కుమారి హసీనా ,పరిపాలన అధికారి ఆర్. పద్మావతమ్మ , శారదమ్మ, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతకు కృషి చేద్దాం

## ఎంపీడీవో మహబూబ్ బీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్,లు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ లు,మండల రిసోర్స్ సెంటర్స్ గ్రీన్ అంబాసిటర్స్, గ్రీన్ గార్డ్స్ లకు,13,14 తేదీలలో వీఏఓ లు పంచాయతీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లు, ఎస్. హెచ్. జి. మెంబర్లు కు జరుగనున్న శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామ సీమల పరిశుభ్రత కు కృషి చేయాలని ప్రభుత్వ సచివాలయ సిబ్బంది అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రణాళిక ప్రకారం ప్రత్యేక దృష్టి నిలిపి మండలం అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలసపాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ, పిలుపు నిచ్చారు.ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించ వలయునని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు ఉప సర్పంచులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల దోపిడీ అరికట్టాలి

## విచారణ జరిపించాలని డీఈఓ శంషుద్దీన్‌కు వినతి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పరీక్షా ఫీజుకు నిబంధనలకు విరుద్ధంగా అదనంగా వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ నిబంధనల ప్రకారం పదవ తరగతి పరీక్ష ఫీజు 125 రూపాయలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేయవలసి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రసీదులు ఇవ్వకుండా 1000 రూపాయల నుండి1500 వరకు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు వసూలు చేస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం.ఓబులేష్ యాదవ్, పేరెంట్స్ కమిటీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైనుద్దీన్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు జగన్‌నాయక్ ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్లా రౌస్, ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు,ఆర్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ , ఆర్.ఎం.పి.ఐ జిల్లా అధ్యక్షుడు గంపల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరు మరుగుదొడ్లను వినియోగించాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆరు బయట కాలకృత్యాలు ఆరోగ్యానికి హానికరమని జలాలు కలుషితం అవుతాయని, వాటి ద్వారా విరోచనాలు వాంతులు కామెర్లు లాంటి ప్రాణాంతకమైన అంటువ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. పుట్లంపల్లె ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని, ట్యాంక్ బండ్ తరహాలో చెరువులో పుష్కలంగా నీటిని ఉంచి చెరువు కట్టపై రాయలసీమ ప్రాంత నాయకులు, కవులు రచయితల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, కట్ట వెంబడి అందమైన చెట్లను పెంచాలని, బెంచీలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో నూతన వన్య కోసం ఇప్పటికే రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ దినపత్రికల ద్వారా, వినతి పత్రాల ద్వారా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసిందని, ఇలాంటి తరుణంలో ఈ ప్రాంత ప్రజలు, బహిరంగ మల విసర్జనలు విడనాడి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సంబంధిత అధికారులు ఇక్కడి ప్రజలకు బహిరంగ మల విసర్జనతో జరుగు నష్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలను చైతన్య పరచాలని ఈ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విజయ్, వినోద్, కొండయ్య, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో చెత్తను సేకరించాలి

## ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని 23 గ్రామపంచాయతీలను గ్రామాలలో చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభ భవనంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై అవగాహన కార్యూన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చెత్తను సేకరించి పొడి చెత్త తడి విడి విడిగా చేసి చెత్త సంపద కేంద్రాలలో నిల్వ చేసి తరువాత సీసాలను వేరుగాచేయాలని, చెత్తను ఎరువు తయారు చేయాలన్నారు. మండలంలో అన్ని శాఖలలో ఏమైనా సమస్యలుంటే ఈ శిక్షణ తరగతులలో చర్చించుకుని గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులు మెరుగు పరిచేందుకు ప్రణాళికలపై చర్చించుకున్నట్లు తెలిపారు. అలాగే పచ్చదనము పరిశుభ్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలను పరిరక్షించాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్వచ్ఛమైన గాలి ప్రతి ఒక్కరికి అందేలా పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక - అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ,మండలంలోని ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచ్ ను, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# మన డబ్బులు, మన లెక్కలు యాప్ పై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** మన డబ్బులు, మన లెక్కలు యాప్ పై సమాఖ్య వివోఏ, ఈ నారీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఆర్పి లు అమ్మజాన్, అశ్వని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన డబ్బులు, మన లెక్కలు యాప్ ని తీసుకు వచ్చిందని, ఈనెల 16 నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు బ్యాంక్ కు చెల్లింపులు, రుణాలకు సంబంధిత విషయాలను యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అలాగే ఏపిఎం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సభ్యురాలు యాప్ పట్ల అవగాహన కలిగి సత్ఫలితాలు పొందాలని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాఖ్య సిసిలు, అకౌంటెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## రెవెన్యూ అధికారుల మాయాజాలం ధ్వజమెత్తిన వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం గ్రామం పంచాయతీ సర్వే నెం. 1015 లో ఆర్ ఎస్ ఆర్ ప్రకారం 445 -89 సెంట్లు కొండగా కలదని దీనిని కొందరు స్వార్థపరులు ఆక్రమించుకొని రెవెన్యూ వారిని తప్పుద్రోవ పట్టిస్తూ సమాజ గౌరవం పాటించకుండా స్వార్థంతో ప్రవర్తించడం ఎంతవరకు సమంజసమని వైసిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1015 సర్వే నంబర్లలో కొండ పోరంబోకుగా గల దానిని కొందరు హక్కు లేకపోయిన, డ్యూ ప్రాసెస్ ఫాలో కాకుండా డీకేటీ పట్టాలు పొంది వారి స్వలాభం కోసం స్కూలు, షాపింగ్ కాంప్లెక్స్ లు , హౌసింగ్ కాంప్లెక్స్‌లు కట్టించుకున్నారు.1015 సర్వే నెం. శ్రీ వెంగమాంబ విద్యా సంస్థలు ఎటువంటి పట్టా కన్వర్షన్ డ్యూ ప్రాసెస్ లేకుండా ప్రైవేట్ స్కూలు లాభాలే ధ్యేయంగా చేయుచున్నారు. 1251 సర్వే నంబర్ నందు కుంటగా కలిగిన భూమిని శ్రీ వెంగమాంబ స్కూల్ యాజమాన్యం ఆక్రమించుకొని పెద్ద బిల్డింగ్ కట్టినారు.1015 సర్వే నంబర్ నందు హౌసింగ్ కాంప్లెక్స్ ప్రైవేట్ వ్యక్తుల పేరుతో కమర్షియల్ హౌసింగ్ కాంప్లెక్స్ నెలకొల్పినారు. 1015 సర్వే నంబర్ నందు పాఠశాల పక్కనే మెయిన్ రోడ్డుకు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కట్టినారు.1251 లో య.7-50 సెంట్లు కుంటను ఆక్రమించుట వలన నీరు నిలువలేక కుంటను ఆక్రమించిన కారణంగా వర్షపు నీరు రోడ్లమీదకు వచ్చి రోడ్లు కూడా దెబ్బతినుటకు కారణం అవుతున్నాయి. కాలువల స్థానంలో స్కూల్ భవనాలు కట్టారు.1251 సర్వే నంబర్ య 7-40 సెంట్లు కుంటను అనువంశికం క్రింద ఆన్లైన్లోకి య 3-36 సెంట్లను ఎక్కించుకొని ఆ కుంటలో ఇంకను య 2-00 ఎకరాలు అదనంగా తీసుకుని వారి అధ్వర్యంలోకి తీసుకొని ఇంటి స్థలాల రూపంలో అమ్ముకుని దాదపు 100 కోట్లు విలువ గల కుంటను ఆన్లైన్ చేయించుకున్నారు. మండల తహసిల్దార్ గానీ, రెవెన్యూ డివిజనల్ అధికారి గానీ, కలెక్టర్ గాని దీనిపై కఠినంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. కోట్లకు విలువైన కుంటను ఆన్లైన్ చేసిన అధికారులపైన కూడా చర్యలు తీసుకోవాలి.పై వారికి పొలాలు కలిగి ఉన్నను డీకేటీ పట్టాలు ఒకే కుటుంబం వారికి ఎలా ఇచ్చారు. కుంట నందు కూడా పట్టా పొంది ఉన్నారు. కొండ వ్యవసాయ భూమిని కమర్షియల్ స్కూల్, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ హౌసింగ్ కాంప్లెక్స్ లుగా ఎలా వచ్చాయో తెలపాలన్నారు.న్యాయ విచారణ జరిపి, నిజనిర్ధారణ ద్వారా దోషులని కఠినంగా చట్టపరంగా వారిని శిక్షించాలని కోరారు. ఈ భూములని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని అవినీతికి అడ్డుకట్ట వేయగలరని మీడియా ప్రతినిధులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు.

# గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఎంపీడీవో కృష్ణమూర్తి





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని ఆరు పంచాయతీలలో లోని గ్రామాలలో నెలకొన్న పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించాలనిఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల సభా భవనంలో సర్పంచులకు కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధిపై మూడు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు నెలకొంటే వాటిని పరిష్కరించే విధంగా సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధం అధ్వాన్నంగా ఉందని వాటిపై దృష్టి సారించాలన్నారు రోడ్ల పైన మురుగునీరు ప్రవహించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు శుభ్రం చేయాలన్నారు అలాగే గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే వాటిని సర్పంచులు దిష్టికి గ్రామాల ప్రజలు తీసుకురావాలన్నారు సర్పంచులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో సర్పంచులు పాల్గొన్నారు

# విస్తారంగా మొక్కజొన్న సాగు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని గ్రామాలలో రైతులు మొక్కజొన్న పంటను విస్తారంగా సాగు చేశారు ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న సాగు చేసేందుకు రైతుల ఆసక్తి కనపరుస్తున్నారు మండల వ్యాప్తంగా మొక్కజొన్న సాగును సుమారు 100 ఎకరాలలో సాగుచేసినట్టు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు ప్రతి ఏడాది మొక్కజొన్న సాగు చేసే రైతుల సంఖ్య పెరుగుతున్నట్టు వ్యవసాయ అధికారులు తెలిపారు.

# మిగిలిన మొత్తం జమ చేసే వరకు దీక్షలు ఆగవు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎగ్జిబిషన్ గుత్తేదారు మిగిలిన మొత్తం జమ చేసే వరకు దీక్షలు ఆగవని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. గురువారం మునిసిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి తెలుగుదేశంపార్టీకి చెందిన గుత్తేదారుడు సుమారు కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించే వరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా వై.యస్.ఆర్.సి.పి 1వ వార్డుకు చెందిన రాజేష్, ఓబులేసు, చందు, అంజన్, సుందరయ్య కాలనీ గంగాధర్, సుబ్బారావు ఆధ్వర్యంలో ఇవాళ 8వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో వై.యస్.ఆర్.సి.పి కి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, బొల్లవరం వెంకటేశ్వర ఆలయం మాజీ ఛైర్మెన్ గోనా ప్రభాకర్ రెడ్డి, యత్తపు శ్రీకాంత్, జంగమ్మయ్య యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాపాడు, అన్నవరం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని చాపాడు అన్నవరం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత తెలిపారు. గురువారం చాపాడు రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం ద్వారా వరి కొనుగోలు చేయడానికి అవసరమైన పరికరాలు అన్ని సిద్ధం చేయబడినవని ఏవో తెలిపారు. వీటిని మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి తనిఖీ చేయడం జరిగిందని. చాపాడు మండలంలో 18వేల 5వందల ఎకరాలు వరి సాగు చేశారని, వరిసాగులో ఎక్కువగా కె ఎన్ ఎం రకాలు సాగు కాగా, బీపీటీ 5204,ఎన్ డి యల్ ఆర్ రకాలు కూడా సాగు చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ మొదటి వారం నుండి చాపాడు మండలంలో వరి కోతలు ప్రారంభమవుతాయని వరి సాధారణ రకానికి క్వింటాకు 2369 రూపాయలు, మొదటి రకానికి క్వింటాల్ కు 2389 రూపాయలు మద్దతు ధర ప్రకటించడం జరిగిందని. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన ఈ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం అమ్ముకోవచ్చునన్నారు. సివిల్ సప్లయస్ వారు నిర్దేశించిన 17% తేమ శాతం పాటించినచో వరి అమ్మకానికి సులభంగా ఉంటుందన్నారు. పంట కోత కొచ్చే సమయాన్ని రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియపరచినచో మండల వ్యవసాయ అధికారి ద్వారా సివిల్ సప్లయస్ వాళ్లకి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఈవో స్వప్న పాల్గొన్నారు.

# హెచ్ఐవి బాధితుల పట్ల చిన్నచూపు తగదు

## సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కడప వారు సంయుక్తంగా నిర్వహించిన హెచ్ ఐ వి బాధితుల తో, బాధిత కుటుంబాల పిల్లలతో న్యాయ సేవ సాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, డిస్ట్రిక్ట్ లెవెల్ కాబా మీటింగ్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ సమన్వయంతో నిర్వహించడం జరిగింది. పిల్లలకు నీడ్స్ అస్సెస్మెంట్, సామాజిక ఆరోగ్య న్యాయ శాఖ ప్రభుత్వ పతకాలు ఉన్నత స్థాయి చదువులు పోషకాహారం చదువు ఆవశ్యకత మరియు సామాజిక అంశాలపైన పిల్లలందరితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయ సేవ సాధికార సంస్థ సెక్రెటరీ శ్బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్న చూపు, వివక్షత, అభద్రతా భావం కలిగి ఉండకూడదని అలాంటివి ఎమైనా సమస్యలు ఉంటే వారికి హెచ్ ఐ వి ఎయిడ్స్ సవరణ చట్టం 2017 ఆక్ట్ వారికి అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు, గౌరవ నల్సా పథకములు అయిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, తదితరాల గురించి వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి అనేది సాధారణ వ్యాధి అని ఈ వ్యాధికి చికిత్స కూడా ఉందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలందు ఉచితంగా మందులు ఇవ్వబడును అని, చికిత్సతో పాటుగా మంచి పోషకాహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ మనో ధైర్యంతో జీవించాలని సూచించారు. అడిషనల్ డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ హెచ్ఐవి బారిన పడుతున్న వారిలో యువత అధికంగా ఉన్నారన్నారు. హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు. మహిళ శిశు సంక్షేమ శాఖ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్ మాట్లాడుతూ హెచ్ ఐ వి బాధిత కుటుంబములోని పిల్లలకి మిషన్ వాత్సల్య పతకం నందు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియపరిచారు. ఎమ్ ఈ ఓ రఫీక్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల యందు హెచ్ ఐ వి ఎయిడ్స్ బాధిత కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. జిల్లా క్లస్టర్ హెచ్ ఐ వి నియంత్రణ విభాగం అధికారి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలు, పోసిటివ్ నెట్వర్క్ లు హెచ్ఐవి నివారణలో ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఐవి బాధిత పిల్లలందరికి కూడా వికసిత ఫౌండేషన్ ద్వారా అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి పోశకాహారాన్ని ముఖ్య అతిదుల చేతుల మీదుగా అందచేయడం జరిగింది. కార్యక్రమంలో పోసిటివ్ నెట్వర్క్ అధ్యక్షురాలు ఉష మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చూపిస్తున్న ఆప్యాయత, సంరక్షణ ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ సూపర్వైసర్ పివి ప్రసాద్, ఏఆర్‌టి సిబ్బంది. స్వచ్ఛందసేవ సంస్థల సిబ్బంది, ఐసిటిసి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు భవిష్యత్తుకు ప్రమాదకరం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వర్గాలు మానవాళి మనుగడకు అత్యంత ప్రమాదకరమని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో గురువారం గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను గ్రామాలలో ఇళ్ల వద్దనే వేరువేరుగా అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ తో కలిగే అనర్థాలను వివరించి వాటికి దూరంగా ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో స్వచ్ఛతే ప్రదానంగా ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. శుక్రవారం డ్వాక్రా సంఘాల మహిళలు, రిసోర్స్ పర్సన్ లకు ఇదే అంశంపై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షకులు ఆర్ సి ఓబులేసు, సురేంద్ర పలు అంశాలను వివరించారు కార్యక్రమంలో సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి యనమల సుధాకర్, కల్లూరు రమణారెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠకు సిద్ధంగా వడ్డే ఓబన్న విగ్రహం



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** త్వరలో నగరంలో ప్రతిష్టించనున్న వడ్డే ఓబన్న విగ్రహనికి వడ్డెర సోదర సోదరీమణులు భారీ ర్యాలీగా ఘన స్వాగతం పలికారు.వడ్డే ఓబన్న వడ్డెరలకు స్ఫూర్తి ప్రదాత అని నాయకులు కొనియాడారు. బాణసించే పేలుస్తూ ఉత్సాహంగా విగ్రహ ఊరేగింపు జరిగింది. గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామయ్య, సలహాదారులు బత్తల లింగమూర్తి, వడ్డెర సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య, జిల్లా అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శ్రీను, ప్రధాన కార్యదర్శి బత్తల వెంకట్,నగర అధ్యక్షుడు రాయచోటి సుబ్రమణ్యం,చల్ల రాజా, గంప శివ,ఇ గురు ప్రసాద్, జరిపిటి కొండయ్య, బండారువెంకటరమణ,గంప తిరుపతి,గంప వెంకటసుబ్బయ్య బత్తుల వెంకటరమణ, బండారు మల్లికార్జున,బత్తలవెంకటేష్,రాయచోటి రామకృష్ణ,వల్లెపు శశి,మంజుల సుబారాయుడు, గంగారాజు, వీరకుమార్, రాముడు, బత్తల వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ని సన్మానించిన పెసల గణేష్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య నాయకుడు పెసల గణేష్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల మండలం ప్రచార కమిటీ సెక్రటరీగా నియమించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ప్రచార కమిటీ సెక్రటరీగా నియమించుటకు కృషిచేసిన ఎంపీ అవినాష్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ దేవసాని ఆదిత్య రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు రాజీవ్ భాష లకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

# నేటి నుంచి సదరు స్లాట్ బుకింగ్ ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నేటి నుంచి దివ్యాంగుల కోసం సదరు స్లాట్ బుకింగ్ ప్రారంభం కానున్నదని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ తెలిపారు. మున్సిపల్ పార్కు వద్ద గురువారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు నేటి నుండి స్లాట్ - బుకింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విభిన్న ప్రతిభావంతులు ఇంతవరకు సదరం పొందనటువంటి వారికి నేటి నుండి స్లాట్ బుకింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, కావున మీ పరిధిలోని సచివాలయంలో కాని, మీ సేవల యందు కానీ స్లాట్ బుక్ చేసుకుని తదుపరి వారు ఇచ్చిన తేదీలు యందు క్యాంపుకు పాల్గొని సదరం సర్టిఫికెట్ పొందాలని సూచించారు.

# గనుల నిర్వహణపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జేసీ అదితి సింగ్ తో కలిసి.. జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణపై సంబందిత మైన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని గనుల నిర్వహణ పనితీరుపై సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా..? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తున్నారా..? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, ఆదాయం తదితర అన్న అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.. మరిన్ని వివరాలు, పూర్తి సమాచారంతో.. తదుపరి సమావేశానికి హాజరవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య మైన్స్ డిడి సుబ్రమణ్యం, మైన్స్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, రాయల్టీ ఇన్స్పెక్టర్‌లు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన పశు వైద్య సేవలు

### జిల్లా పశుసంవర్ధక అధికారి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పశు వైద్య కేంద్రాల ద్వారా పశువులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు అన్నారు గురువారం గాదెగూడూరు కొర్రపాడు పశువైద్యశాలలు మండల కేంద్రమైన రాజుపాళెం లోని ఏడి కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి పశువైద్యులకు తగు సూచనలు ఇచ్చారు పశువులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు చలికాలంలో పశువులు జీవాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలపాలన్నారు ఇదివరకే గాలికుంటు వ్యాక్సిన్ ల ప్రక్రియ పూర్తయింది అన్నారు జిల్లాలో మినీ గోకులం కింద 800 పశువుల షెడ్లు 1150 జీవాల షెడ్లు నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు ఇప్పటికే రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు గతంలో మినీ గోకులం కింద మంజూరైన షెడ్లు నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు రాయితీతో పశువుల దాణ గడ్డి విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంపుదల కోసం రైతులు ముందుకు వచ్చే విధంగా చూడాలని పశువైద్యులకు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజుపాళెం పశుసంవర్ధక శాఖ ఏడి సరస్వతి పశు వైద్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి లక్ష్మీదేవి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడుదివ్యాంగుల వైకల్య నిర్ధారణ కొరకు సదరంస్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోండి

### రితిష్ రెడ్డి యువసేన



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోనిదివ్యాంగుల వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్ కొరకు నేడు శుక్రవారం నుంచి సదరం స్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోవాలని రీతిస్ రెడ్డి యువసేన నాయకులు గోడి వినోద్ కుమార్ రెడ్డి ఆది బోయిన మనోజ్ కుమార్ యాదవ్ పోకల వెంగళ రాయుడు వల్లూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని ముత్తుకూరు - బద్వేలు ప్రధాన రహదారి కమలకూరు- మన్యంవారిపల్లె గ్రామాల రహదారిలో వైరు రోడ్డు కిందకు వేలాడుతోంది నిత్యం ఈ ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సు, స్కూల్ వ్యాన్లు, ఇతర వాహనాలు ప్రయాణిస్తున్నాయి వాహనాలతో ప్రయాణికులు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు రాష్ట్రంలో పలుచోట్ల ఇటీవల బస్సులు ప్రమాదానికి గురవుతుండడంతో ప్రజలు బస్సు లలో ప్రయాణించాలంటే భయపడుతుంటే మరోవైపు రోడ్డుకు అడ్డంగా కిందికి వేలాడుతున్న వైరు గుండా బస్సులో ప్రయాణికులు ప్రయాణించాలంటే ఏమవుతుందోనని ప్రజలు భయపడుతున్నారు బస్సులు, లారీలు, జెసిబిలు, హిటాచిలు, వాహనాలు రోడ్డుపై వెళ్లేటప్పుడు ఆదమరిస్తే వైరు తగులుకొని కరెంటు స్తంభాలన్నీ నేలకొరిగే ప్రమాదం పొంచి ఉంది విద్యుత్ అధికారులు కూడా ఇదే రహదారిలో ప్రయాణిస్తుంటారు కానీ ఏమాత్రం కూడా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ఎంపీ వైద్యులకు అవగాహన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు పట్టణాలకు చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ వ్యక్తులకు లింగ నిర్ధారణ, ఇతర చేయవలసినవి, చేయకూడని అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత, వైద్య శాఖ అధికారులు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సదాశివయ్య పాల్గొన్నారు.

# సామజిక న్యాయం సాధనకై 18న సిపిఐ ఆందోళన

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం

**కమలాపురం మేజర్ న్యూస్:** దేశంలో సామజిక న్యాయం, సమానత్వం, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపితంగా సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 18 ఆందోళన నిరసన కార్యక్రమం లు నిర్వహిస్తున్నము అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం అన్నారు.గురువారం కమలాపురం లో నియోజకవర్గంలోని సిపిఐ మండల కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతు కేంద్రంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశవ్యాప్తంగా దళితులు గిరిజనులు మైనార్టీల మీద దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో మతోన్మాదుల పాలన సాగుతుందని, అలచివేత, అంటరానితనం, కుల,మత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ సంగ్ పరివార్ కనుసన్నల్లో పాలన సాగుతుందన్నారు. ఇటీవల కాలంలో భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి చూస్తుంటే పాలన ఏ విధంగా సాగుతుందో అర్థమవుతుంది అన్నారు. మన రాష్ట్రము లో 143 వెనుక బడిన కులాలు ఉన్నాయని..వీరిపై దాడులు చేస్తున్నారని అన్నారు... ఈ నెల 18 న జరిగే నిరసన కార్యక్రమం లో అందరు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జి. నాగేశ్వరావు. కమలాపురం సహాయం కార్యదర్శి వర ప్రసాద్. కార్యవర్గ సభ్యులు గంగయ్య. సుబ్బయ్య. బ్రహ్మం గంగులయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నేడు గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా మాధవరెడ్డి ప్రమాణ స్వీకారం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయం వద్ద నేడు నూతన ఆలయ చైర్మన్‌గా సోముల మాధవ రెడ్డి గారి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది.కావున చింతకొమ్మదిన్నె మండలం మరియు కార్పొరేషన్ పరిధిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అదేవిధంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు తెలిపారు.

# లింగాల మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన సోమవారం అలవలపాటి మహేశ్వర్ రెడ్డి అకాల మరణంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చారు. ముందుగా మహేష్ రెడ్డి కీ శ్రద్ధాంజలి కట్టిస్తూ మహేష్ రెడ్డి కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ఆదుకుంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, రైతు విభాగ అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి,అలవలపాడు మనోహర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తదితరులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, బ్రహ్మంగారి మఠం, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# ఉద్యోగ భద్రత కోసం కృషి

## జల్లి అశోక్ కుమార్



రాజుపాళెం,మేజర్ న్యూస్ : ఏపీ ఎన్జీవో ద్వారా ఉద్యోగుల భద్రత కోసం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ ఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన జల్లి అశోక్ కుమార్ తెలిపారు ప్రొద్దుటూరులో గురువారం జరిగిన ఏపీ ఎన్జీవో ఎన్నికల్లో ఆయన ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవోఅసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామ రెవెన్యూ అధికారిగా అశోక్ కుమార్ పనిచేస్తున్నారు ఈ సందర్భంగా ఆయనను తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ప్రొద్దుటూరు డిప్యూటీ తాహశీల్దార్ అజయ్ బాబు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు ఎల్లారెడ్డి జయన్న కృష్ణమూర్తి వరద శేఖర్ వీఆర్ఏలు జయపాల్ పవన్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు ఇలాంటి పదవులు మరిన్ని అందుకోవాలని ఆకాంక్షించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## రైతులకు మద్దతు ధరలు ప్రకటింపు

చెన్నూరు మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెన్నూరు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చెన్నూరు%-%1,రామనపల్లి రైతు సేవా కేంద్రాలను అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా నిర్ణయించినట్లు మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి తెలిపారు.వరి పంట పండించే రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం తరపున ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా ప్రభుత్వం గ్రేడ్ఏ రకం వరికి క్వింటాల్‌కు 2,389,సాధారణ రకం వరికి క్వింటాల్‌కు 2,369 మద్దతు ధరను నిర్ణయించిందన్నారు.అదేవిధంగా తేమ శాతం17 శాతానికి మించరాదని,చెత్త,రాళ్లు,తాలు ఒక శాతానికి మించరాదని, చెడిపోయిన లేదా రంగు మారిన గింజలు ఐదుశాతానికి మించరాదని,పరిపక్వం పొందని,వంకర తిరిగిన గింజలు మూడు శాతానికి మించకూడదని అధికారులు సూచించారు.రైతులు తమ వరి ధాన్యాన్ని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసి ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి సూచించారు.ఆమె రైతులు తమకు సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సూచనలు,సలహాలు తీసుకోవాలని కోరారు.

# పర్యావరణ రక్షణ... మానవాళికి రక్షణ

## ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని ఎంపీడీ కార్యాలయం లో డి పి ఆర్ సి కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, వెంకట రాముడు, ఏవో లోకేష్, టీం 5 భాగంగా పచ్చదనం మరియు పరిశుభ్రత కార్యక్రమం లో ముందుగా మహాత్మా గాంధీ మరియు రవీంద్రనాథ్ ఠాగూర్ పూలమాలవేసి జ్యోతులు వెలిగించారు. అనంతరం జాతీయగీతం పాడి కార్యక్రమం మొదలుపెట్టారు.సర్పంచులు, మరియు ఉపసర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు,కు ఈ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం. పి ఆర్ సి కోఆర్డినేటర్ దేవేందరరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత: పరిసరాలను, వీధులను, మురికి కాలువలను శుభ్రంగా ఉంచడం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, చెత్త నుంచి సంపద వంటి పనులు దీనిలో భాగం. ప్రభుత్వ కార్యక్రమాలు: స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలు ప్రజలలో ఈ అవగాహనను పెంపొందించడానికి కృషి చేస్తాయి. అలాగే ఈ రెండూ ఆరోగ్యకరమైన సమాజానికి అత్యవసరం. పచ్చదనం అనేది చెట్లను పెంచడం, పల్లె ప్రకృతి వనాలు, పర్యావరణాన్ని మెరుగుపరచడం వంటివి చేయడము, పరిశుభ్రత అంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత (చెత్త నిర్వహణ, మురికి కాలువల శుభ్రత) పాటించడం, పర్యావరణాన్ని కాలుష్యం నుండి కాపాడటం. అని ఆయన అన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ పచ్చదనం పరిశు



భ్రత ఈ రెండింటినీ కలిపి అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు నిర్వహిస్తున్నారు. పచ్చదనం (గ్రీనిరీ) మొక్కలు నాటడం, పచ్చని వాతావరణాన్ని సృష్టించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, గాలిని స్వచ్ఛంగా ఉంచుకోవచ్చు. పల్లె ప్రకృతి వనాలు వంటివి గ్రామాల పచ్చదనాన్ని పెంచడంలో సహాయపడతాయి. పరిశుభ్రత (క్లీన్లినెస్) వ్యక్తిగత పరిశుభ్రత: శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, చేతులు కడుక్కోవడం, గోళ్ళు శుభ్రంగా ఉంచుకోవడం వంటివి దీని కిందకు వస్తాయి. అని ఆయన అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వెంకట రాముడు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ సెక్రెటరీ వర్మి షెడ్లు పరిశీలించి వాటిపై చెత్త నుండి సంపద సృష్టించేలా చేయాలని ఆయన అన్నారు. ఈ పచ్చదనం మరియు పరిశుభ్రత ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితానికి పునాది.ఈ రెండూ ప్రజలకు, పర్యావరణానికి మేలు చేకూరుస్తాయని ఆయన అన్నారు.

# వ్యక్తిగత శుభ్రత... భవిష్యత్తుకు భద్రత

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం
## కోటిరెడ్డి మహిళా కళాశాలలో అవగాహన

కడప మేజర్‌న్యూస్ : కోటిరెడ్డి ప్రభుత్వం మహిళా కళాశాలలో వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత (పర్సనల్ కమ్యూనిటీ హైగినే ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం మరియు కళాశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపట్టినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలిపారు, ఈ సందర్భంగా ప్రధాన అతిథి మరియు వక్తగా రెడ్డి అండ్ రెడ్డి డెంటల్ క్లినిక్ నుండి డాక్టర్ ఎం. రాజశేఖర్ రెడ్డి హాజరై విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు, ప్రతి వ్యక్తి పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలరని, ముఖ్యంగా మహిళలు నెలసరి రుతుక్రమ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సానిటరీ నాప్‌కిన్‌లను సక్రమంగా ఉపయోగించి డిస్పోజ్ చేయాలని సూచించారు, అలాగే తరగతి గదులు, హాస్టల్ గదులు, స్నానాల గదులను శుభ్రంగా ఉంచాలని, బహిరంగ మూత్ర, మల విసర్జనకు పాల్పడకూడదని, పరిశుభ్రత లేని వాతావరణం అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. పర్యావరణ సంరక్షణ దృష్ట్యా ఒకసారి వాడి పారేసే వస్తువుల బదులు మళ్లీ ఉపయోగించదగిన వస్తువులను




వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా, వైస్ ప్రిన్సిపల్ మదన్మోహన్, స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాజమోహన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ గురుమోహన్‌రెడ్డి, డాక్టర్‌సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు..

# రేకుల షెడ్లో, కన్స్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్‌లో నడుపుతున్న బ్లూ బెల్స్ పాఠశాల

## బ్లూ బెల్స్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా

కడప ఎడ్యుకేషన్ మేజర్మెంట్ : మైదుకూరు పట్టణంలో ఉన్న బ్లూబెల్స్ పాఠశాలపై సమగ్ర విచారణ జరిపి గుర్తింపు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ లో పాఠశాల పెట్టి, చెట్ల కింద పిల్లలను కూర్చోపెట్టి, అర్హత కలిగిన టీచర్స్ లేకుండా ఒకపక్క రేకుల షెడ్డులో కూర్చోపెట్టి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని. ఫిట్నెస్ లేని బస్సులు తెచ్చుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాల కరస్పాండెంట్ పై వెంటనే ఆర్టీవో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు నిమ్మక నేరెక్కే విధంగా వ్యవహరించడంతో ఇలాంటి సమస్యలు పుట్టుకొని వస్తున్నాయని ఆయన అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులు నడపడం వలన విద్యార్థులు ప్రాణాలతో చలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలోనే జిల్లాలో ఫిట్నెస్ లేని బస్సులు తిరగడం వలన అనేక సంఘటనలు జరిగాయని వారు తెలిపారు. ఒక రేకుల షెడ్డులో కన్స్ట్రక్షన్ పూర్తి కాకుండా ఉన్న ఒక బిల్డింగ్ లో పాఠశాల పెట్టి వేలాది రూపాయలు ఫీజులు ఏ విధంగా వసూలు చేస్తారని వారన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీ




ఎత్తున ధర్నా కార్యక్రమం రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ నాకు రాజకీయ అండదండలు ఉన్నాయని. ధనబలం ఉందని నన్ను ఎవరు ఏం చేసుకోలేరని ధీమాతో విద్యార్థులను మోసం చేయడం చాలా దారుణమని కరస్పాండెంట్ ఏం చేసినా చెల్లుతుందనే విధంగా ఆయన ఉన్నాడని వారు అన్నారు. కావున ఈ సమస్యపై పాఠశాలల ఆర్జెడి శామ్యూల్ గారు వెంటనే స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్, కిరణ్, జస్వంత్, ప్రమోద్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయం ఆ రోడ్డు

## రోడ్డును కప్పేసిన కంపచెట్లు



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని ముత్తుకూరు-బద్వేలు ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి దీంతో ఆ రహదారి వాహనదారులకు అసౌకర్యంగా మారింది ఆర్అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపులున్నా కంపచెట్లు తొలగించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి మరో వాహనం ఎదురుగా వచ్చినప్పుడు రోడ్డు పక్కకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతోంది మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడడం లేదు దీంతో ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోంది నిత్యం ఈ ప్రధాన రహదారిలో ప్రజల వాహనాలతో ప్రయాణిస్తున్నారు ముత్తుకూరు నుండి గొడుగునూరు చెరువు కట్ట వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు కంపచెట్లు కారణమవుతున్నాయి ముత్తుకూరు నుండి వేమలూరు చెరువు కట్ట, మాడపూరు, మన్యం వారి పల్లి, కమలాకూరు,పుటాయపల్లె, గొడుగునూరు చెరువు కట్ట వరకు రోడ్డు మలుపులలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి మరోవైపు వేమలూరు వంతెనపై రెండున్నర అడుగుమేరా సోమశిల ముంపు జలాలు నిల్వ ఉండడంతో వాహనాలు వంతెనపై ప్రయాణించేందుకు వీలులేనందున ప్రజలందరూ నిత్యం ముత్తుకూరు - బద్వేలు ప్రధాన రహదారిలో వాహనాలలో ప్రయాణిస్తున్నారు అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని 27వ డివిజన్ గౌస్‌నగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు చిట్వేలి కరీమున్నీసాను గురువారం ఘనంగా సన్మానించారు. ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ అమానుల్లా, జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పటాన్ ఖాదర్బాషాలు సంయుక్తంగా సత్కరించారు. ఈనెల 11న భారతరత్న కేంద్ర తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కడప నగరానికి చెందిన కరీమున్నీసాకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీద తీసుకున్న శుభ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో ఈ సన్మానం చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ గౌస్ నగర్ లో అప్పర్ ప్రైమరీ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసిన ఆమె సేవలకు గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శాలువాను కప్పి పూర మాలతో సత్కరించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రాయల్ కరీముల్లా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సాయి చరణ్ హైస్కూల్లో ఘనంగా బాలబాలికల దినోత్సవ వేడుకలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ సాయి చరణ్ హై స్కూల్ లో శుక్రవారం బాల బాలికల దినోత్సవం సందర్భంగా ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ డి.మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. బాలబాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలు క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రైవేటు ఉద్యోగాలలో దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నట్లుగా ఆయన తెలియజేశారు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు అంతేకాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పలు రకాల విద్యా సంక్షేమ పథకాలను కూడా అందే విధంగా ఆయన కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బాలల దినోత్సవ సందర్భంగా ముందస్తుగా రంగుల, ముగ్గుల పోటీలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగుల, ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు నవంబర్ 14వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంధాలయం,కడప లో ఈనెల 14 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఇ.పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను శుక్రవారం నుండి వారం రోజులపాటు జిల్లా కేంద్ర గ్రంధాలయము కడప, అన్ని శాఖా గ్రంధాలయాల యందు నిర్వహించుచున్నాము అని పేర్కొన్నారు. ఈ 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా నవంబర్ 14 నుండి వివిధ పోటీలు జిల్లా కేంద్ర గ్రంధాలయము, కడప నందు నిర్వహించుచున్నామని తెలిపారు. ఈనెల 14 వ తేదిన జాతీయ నాయకుల వేషదారణ పోటీలు (యుకెజి నుండి 5వ తరగతి వరకు ) ప్రి ప్రైమరీ,ప్రైమరీ వారికి, 8,9,10 తరగతి వారికి పాటల పోటీలు ఉంటాయన్నారు. 15 వ తేదిన 6,7 తరగతులకు, 8,9,10 తరగతులకు వ్యాస రచన పోటీలుంటాయన్నారు. ఈనెల 16 వ తేదిన 7,8 తరగతులకు,9,10 తరగతులకు వక్తృత్వ పోటీలు, 17 వ తేదిన 6 నుండి 10 తరగతుల వారికి చదరంగ పోటీలు జరుపుతామని తెలిపారు. 18 న5 6 7,8,9,10 తరగతుల వారికి,19 వ తేదిన 6,7 తరగతులకు, 8,9,10 తరగతులకు చిత్రలేఖన పోటీలు, 20 న ముగింపు సమావేశము నందు వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమము ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు, తల్లి దండ్రులు, ప్రజలు అందరు పాల్గొని 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు విజయవంతము చేయాలని ఆయన కోరారు.

## 58వ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 14 నుండి 20 వరకు పోరుమామిళ్ల గ్రంథాలయంలో జరిగే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని లైబ్రేరియన్ ఆఫ్రిది, జె.వి.వి జిల్లా కార్యదర్శి ఖాసింవల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్రీడా పోటీలనునిర్వహిస్తామన్నారు. విజేతలకు వారోత్సవాల చివరి రోజు నవంబర్ 20న బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాటకులు పవన్ కుమార్, పులివీడు గఫార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత లక్ష్యం

### స్వామిత్వ సర్వే పై సమీక్ష – ఎంపీడీవో రామనాథరెడ్డి




**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా కృషి చేయాలని సర్పంచులు పంచాయతి కార్యదర్శులకు ఎంపీడీవో రామనాథరెడ్డి సూచించారు గురువారం మండల పరిషత్ సభ భవనంలో సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతి కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చుట్టుపక్కల పరిసరాలతో పాటు గ్రామా న్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించినట్లు అవుతుందన్నారు రోడ్లపై మురుగునీరు పారకుండా చూడటం వ్యర్థాలను తీసివేయడం వంటి పనులను చేపట్టాలన్నారు ప్రజాపతినిధులు గ్రామస్థా యి అధికారులు క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు మధ్యాహ్నం జరిగిన సమావేశంలో తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ స్వామిత్వ సర్వే పై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు పరస్పర సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల స్వామిత్వసర్వేను పూర్తి చేయాలన్నారు.

## శనివారం పోరుమామిళ్లలో జాబ్ మేళా

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ఎస్‌డిసి , జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీడాప్ వారి ఆధ్వర్యములో వై ఎస్ ఆర్ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాది కల్పనలో భాగంగా ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా 15 నవంబర్ 2025 (శనివారం) ఉదయం 09:00 గంటలకు శ్రీ వెంక టేశ్వర డిగ్రీ కాలేజ్, పోరుమామిళ్ళ,వై ఎస్ ఆర్ కడప జిల్లా నందు జరుగును. ఈ జాబ్ మేళా లో ఎ ఐల్ డిస్కోవన్,డా,, రెడ్డీస్ ఫౌండేషన్, పుస్కల్, చానల్ ప్లే, ఎ యు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ సమర్థ బ్యాంక్ , గ్రీన్ టెక్,యంగ్ ఇండియా, శ్రీరాం చిట్ మరియుఇన్సూరెన్స్ , జి. పే,వంటి కంపెనీలు పాల్గొననున్నాయి. దీనికి 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి(ఆయా కంపెనీల వయో పరిమితిని బట్టి), పదవ తరగతి , ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, ఏదైన పీజీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసిన యువతి యువకులు అర్హులు. వీరికి నెలకు 10,000 నుండి 25,000 రూపాయలు జీతం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువత ఇంటర్వ్యూకు తమ బయోడేటా తీసుకొని, ఆధార్ కార్డు, మరియు విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 9:00 గంటలకు హాజరై, ఉపాధి పొందగలరని విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://naipunyam.ap.gov.in లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మరిన్ని వివరాలకు 7013504977, నెంబర్ కు సంప్రదించగలరు.

## బి.సి. సెల్ మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనును సన్మానించిన టీడీపీ నాయకులు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలంలో బి.సి. సెల్ మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనును ఐటీడీపీ టీం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలోని బీ.సీ.లకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి ఉప్పు శ్రీను కృషి చేయాలని సూచించారు. అలాగే బీ.సీ.ల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి దృష్టికి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి న్యాయం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

### మంత్రిని కలిసిన జనసేన ఇంఛార్జీ డా.హరీష్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గాన్ని ప్రత్యేక శ్రద్ధతో అన్ని విధాల అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, అందుకు సహాయ సహకారాలు అందించాలని జనసేన ఇంఛార్జీ డా.హరీష్ కోరారు. గురువారం మదనపల్లిలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కెకె కొట్టాలు, మొబ్బుచింతలపల్లి యూరేనియం మైనింగ్ వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని, వీరికి నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి సారథ్యంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మంత్రికి విన్నవించారు.